## క్లుప్తంగా

### దేవునిపై విశ్వాసంతో జీవించాలి



సాగర్‌మాత ఆలయ ప్రాంగణంలో తేరు ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

**విజయపురిసౌత్:** ప్రతి ఒక్కరూ దేవునిపై విశ్వాసంతో జీవించాలని సాగర్‌మాత ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఉద్బోధించారు. ఆదివారం సాగర్‌మాత దేవాలయంలో జరిగిన దివ్యబలిపూజ కార్యక్రమంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. తోటివారిని ప్రేమించటం క్రైస్తవ్యంలో ప్రధానమన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని సూచించారు. తొలుత పలువురు భక్తులు దేవాలయంలో తలనీలాలు సమర్పించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో జరిగిన తేరు ప్రదక్షిణలో పాల్గొన్నారు.

### మెగా నేత్ర వైద్యశిబిరం ప్రారంభం



మెగా నేత్ర శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి

**మాచర్ల:** వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా నిత్యం వేలాది నేత్ర ఆపరేషన్లు జరుగుతున్నట్లు పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. ఆదివారం వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా నేత్ర శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ఓరుగుంటి చెన్నకేశవ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి సాయి మార్కొండారెడ్డి మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు ఎనలేనివని, నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన వాసవి క్లబ్ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. క్లబ్ రీజియన్ చైర్మన్ కేశవరావు, జోన్ చైర్మన్ మేడం నాగేశ్వరరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు తిరివీధి వెంకట నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు పందిరి నరసింహారావు తదితరులున్నారు.

### నాగులగుడి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో గంగా పార్వతీ సమేత భవానీ శంకర స్వామి

**పిడుగురాళ్ల:** పట్టణంలోని నాగులగుడి దేవస్థానంలో సోమవారం గంగా పార్వతీ సమేత భవానీ శంకర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ఉదయాన్నే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

### గొప్ప ధీశాలి ఛత్రపతి శివాజీ



**సత్తెనపల్లి:** భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన ధీశాలి ఛత్రపతి శివాజీ అని బీసీ సంఘాల నాయకులు కొనియాడారు. పట్టణంలోని నాగార్జున నగర్‌లో ఛత్రపతి శివాజీ 393 జయంతి సందర్భంగా బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలుగు సంవత్సరం, 1670 సంవత్సరం, జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం జరిగిన సందర్భంగా హిందూ సామ్రాజ్య దివాస్ జరుపుకొంటారన్నారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంఘ నాయకులు చింకా అంకమ్మ రావు, గుంజి విజయ్ కుమార్, డీపీ ఎం రాజు, ప్రత్తిపాటి హరే కృష్ణ, విప్పర్ల ఏడుకొండలు, పిక్కలి రత్తయ్య, పులహరి బానోజీ, కుమ్మరి దస్తగిరి, గుంటూరు గోవింద ఉన్నారు.

# స్టేషన్ రోడ్డుకు మహర్దశ

ఇరుకు రహదారికి మోక్షం కలగనుంది. నగర పంచాయతీకే వెన్నెముక లాంటి ఈ ప్రధాన రహదారి అభివృద్ధిని గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మార్జిన్లు ఆక్రమణకు గురయ్యాయి. ఎమ్మెల్యే కాసు చొరవతో రెండు నెలల్లో అభివృద్ధి, విస్తరణ పనులు పూర్తి చేసుకోనున్న రహదారిపై ప్రయాణం సుఖమయం కానుంది.

- రహదారి విస్తరణకు రూ 3.50 కోట్లు
- మారనున్న నారాయణపురం రూపురేఖలు



నడికుడి రైల్వేస్టేషన్ రోడ్డు

**దాచేపల్లి:** నడికుడి రైల్వేస్టేషన్ రోడ్డుకు మహర్దశ పట్టింది. నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లా సెంటర్ నుంచి నడికుడి సచివాలయం వరకు ఈ రోడ్డును విస్తరించేందుకు ప్రభుత్వం రూ3.50 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఈ రోడ్డు విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేయించారు. దీంతో ఈ రోడ్డు పనులు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**నేరవేరనున్న ప్రజల కల..**

నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి నడికుడి సచివాలయం వరకు ఉన్న ఈ రోడ్డు ఇరుకుగా ఉంది. ఈ రోడ్డులో నడికుడి రైల్వే స్టేషన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాలు ఉండటంతో వాహనాల రద్దీ కాస్త ఎక్కువగానే ఉంటుంది. రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇక్కడ పాదయాత్ర సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రోడ్డును విస్తరిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే కాసు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రోడ్డు విస్తరణకు రూ3.50 కోట్ల నిధులు మంజూరు చేయించారు. దీంతో రోడ్డు పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ కొనసాగుతుంది. రెండు నెలల వ్యవధిలోనే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు నగర పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. 7 మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణం ఎంత వరకు చేపట్టాలి...ఎక్కడెక్కడ ఆక్రమణలు ఉన్నాయో అధికారులు గుర్తించి నోటీసులు అందజేశారు. టెండర్ ప్రక్రియ ముగిసిన వెంటనే ఆక్రమణలు తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఏళ్ల తరబడి రోడ్డు స్థలంలో తాత్కాలిక దుకాణాలు నిర్మించుకున్న వ్యక్తులు రోడ్డు విస్తరణకు సహరిస్తామని చెబుతున్నారు. ఈ రోడ్డు విస్తరణ ద్వారా నడికుడి రైల్వేస్టేషన్‌తో పాటుగా నడికుడి, అలుగుమల్లెపాడు, బుదవాడ, గోగులపాడు గ్రామాలకు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రాకపోకలు సాగించవచ్చు. రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయటంతో రోడ్డు వెంట ఉన్న భవనాలు, ఖాళీ స్థలాల ధరలకు రెక్కలు వచ్చాయి.

### విస్తరణ పనులు చేపడతాం



నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లా నుంచి నడికుడి సచివాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం. రూ 3.50 కోట్లతో రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తాం. రోడ్డు విస్తరణకు సంబంధించి అక్రమ కట్టడాలను గుర్తించి మార్కింగ్ చేశాం. టెండర్ల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. రోడ్డు విస్తరణ పనుల తర్వాత నారాయణపురం రూపురేఖలు మారిపోతాయి. రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరించాలి.

– అనిశెట్టి శ్రీవిద్య, కమిషనర్, దాచేపల్లి

## ధైవదర్శనానికి వెళ్తూ మృతిచెందడం బాధాకరం

- మృతుల కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటాం
- ప్రభుత్వ విప్ పీఆర్కే



నన్నె సాహెబ్, లాల్ సాహెబ్ అంత్యక్రియలలో పాల్గొన్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**రెంటచింతల:** మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని సత్రశాల మల్లిఖార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లిన తుమృకోట గ్రామానికి చెందిన ఇరువురు భక్తులు ప్రమాదానికి గురై మృతి చెందడం ఎంతో బాధకరమని ప్రభుత్వ విప్, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం తుమృకోట గ్రామంలో షేక్ కారంపూడి నన్నె సాహెబ్(65), షేక్ కారంపూడి లాల్ సాహెబ్(39)లకు నిర్వహించిన దఫన అంత్యక్రియలలో ప్రభుత్వ విప్ పీఆర్కే పాల్గొని నివాళులర్పించి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి గ్రామంలో పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చూస్తూ నిబద్ధత కలిగిన నాయకుడిగా పేరు పొందిన షేక్ కారంపూడి నన్నె సాహెబ్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన ఇరువురి కుటుంబాలను పీఆర్కే పరామర్శించి వారికి సంతాపం తెలిపి ప్రభుత్వం, వారిని ఓదార్చారు. ముందుగా గురజాల ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి మృతులకు త్వరగా పంచనామ నిర్వహించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ విప్ వెంట ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, సర్పంచి బాలునాయక్, మాజీ సర్పంచి, పార్టీ సీనియర్ నాయకులు పోట్ల ముత్తయ్య, ఎంపీటీసీలు షేక్ జానీబాషా, షేక్ షైదా, వైఎస్సార్ సీపీ నాయకులు మోర్తు ఉమ, గొట్టం చిన బ్రహ్మారెడ్డి, మహ్మద్ షరీఫ్, పోట్ల శ్రీనివాసరావు, షేక్ సైసావలి తదితరులు ఉన్నారు.

## వైభవం.. కల్యాణ మహోత్సవం



వైభవంగా నిర్వహిస్తున్న గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి కల్యాణం

**సత్రశాల (రెంటచింతల):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అతి ప్రాచీనమైన ప్రముఖ శైవ క్షేత్రం గంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో శనివారం అర్థరాత్రి 12 గంటలకు స్వామి వార్ల కల్యాణమహోత్సావాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకుడు చిట్యాల మల్లిఖార్జున శర్మ నేతృత్వంలో స్వామి వార్లకు ముందుగా వివిధ రకాల అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలను జరిపించారు. రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాలనుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బద్దూరి బ్రహ్మారెడ్డి, ఈఓ గాదె రామిరెడ్డి, ట్రస్ట్‌బోర్డ్ సభ్యులు పర్యవేక్షించారు.

## స్నేహితుడుకి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

**పిడుగురాళ్ల:** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న తోటి స్నేహితుడికి పూర్వ విద్యార్థులు ఆర్థికసాయం చేశారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ స్నేహితుడైన మాచర్ల పట్టణంలో నివాసం ఉంటున్న డి.శ్రీనివాసరావు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని తెలుసుకుని స్నేహితులు అందరూ కలిసి రూ. 90 వేలు తమ స్నేహితుడికి అందజేసి, ఆర్థికంగా భరోసా కల్పించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



తోటి స్నేహితుడికి ఆర్థికసాయం చేస్తున్న పూర్వ విద్యార్థులు

## కారెంపూడిలో ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మిస్తాం



ప్రభుత్వ విప్ రామకృష్ణారెడ్డితో కారెంపూడి ఎస్సీ కాలనీ వాసులు

**కారెంపూడి:** కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ కారెంపూడి గ్రామ ఎస్సీలు మాచర్ల తరలివెళ్లి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఆదివారం సాయంత్రం కలిశారు. ఎంతో కాలంగా కమ్యూనిటీ అవసరాలకు భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ ఏసోబు ప్రభుత్వ విప్ పీఆర్కేకు వివరించారు. దీనిపై స్పందించిన పీఆర్కే సమస్యను ముందే గుర్తించి అందుకు అవసరమైన 16 సెంట్ల స్థలాన్ని కూడా అందుకు కేటాయించడం జరిగిందని వారికి తెలపడంతో వారంతా సంతోషం వ్యక్తం చేశారు. అలాగే కమ్యూనిటీ హాలు నిర్మాణానికి నిధులు కూడా కేటాయించడం జరిగిందని ప్రభుత్వ విప్ పీఆర్కే వారికి తెలపడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. 21వ తేదీ ఉదయం శంకుస్థాపన తేదీని కూడా ప్రకటించారు. దీంతో ఎస్సీ కాలనీ వాసులు పీఆర్కేకు కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా సన్మానించారు. మిద్దెపోగు పున్నయ్య, ప్రవీణ్, నందిగం ఇస్సాకు, వెంకయ్య, శిలువరాజు, అంతరగడ్డ ఇస్రాయేలు, కటికల కుమార్, సుదర్శన్ తదితరులు ప్రభుత్వ విప్ పీఆర్కేను కలిసినవారిలో ఉన్నారు.

## వంగవీటి రంగా విగ్రహావిష్కరణ

**గురజాల:** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు వంగవీటి రంగా అని వంగవీటి రాధా అన్నారు. మండల పరిధిలోని పల్లెగుంత గ్రామంలో వంగవీటి రంగా యూత్ ఆధ్వర్యంలో విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన రాధాకు ఘన స్వాగతం పలికారు. చింతలపూడి అశోక్, వైద్యులు చింతలపూడి అశోక్, చిట్టెం లక్ష్మణ్‌రావు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ అరుదైన రికార్డు

ఒకేసారి పదిమందికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు



ఆపరేషన్లు చేయించుకున్న వారితో డాక్టర్లు

**నరసరావుపేట:** జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ డాక్టర్లు రికార్డు సృష్టించారు. ఒకేసారి పది మందికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు చేశారు. ఆదివారం హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలసి ప్రముఖ కాక్లియార్ ఇంప్లాంట్ సర్జన్ డాక్టర్ వేపూరి రాజేష్ వివరాలను వెల్లడించారు. తమ హాస్పిటల్‌లో ఒక కేసుతో మొదలై ఒకేరోజు 10 కేసులు చేసే స్థాయికి హాస్పిటల్ చేరిందన్నారు. పది కేసుల్లో ఒక కేసు కూడా సమస్య లేకుండా ఆపరేషన్ నిర్వహించినట్లు చెప్పారు. ఎన్టీఆర్, కృష్ణా, పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి ఇద్దరేసి చొప్పున వచ్చి సర్జరీ చేయించుకున్నారన్నారు. పేషంట్స్‌కు 30 రోజుల తర్వాత వినికిడి, మాట్లాడించడం జరుగుతుందని వివరించారు. ఈ ఆపరేషన్లను పర్యవేక్షించేందుకు గుజరాత్ నుంచి డాక్టర్ రాజేష్ మెంటార్ డాక్టర్ నీరజ్ సూరి మేడం వైద్య బృందం వచ్చినట్లు చెప్పారు. అన్నీ కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఉచితంగా చేశామని అంతేకాకుండా ఈఎన్‌టీ విభాగంలో అన్ని రకాల సర్జరీలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా చేస్తామని, ఈ అవకాశాన్ని పల్నాడు, పశ్చిమ ప్రకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వామి వివేకానంద ఆదర్శనీయుడు

**మాచర్ల:** విద్యార్థులు స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని విద్యను అభ్యసించాలని శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో రామకృష్ణ మిషన్ 125వ ఆవిర్భావ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం విద్యార్థినులకు పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణం జరగాలంటే విద్యార్థులు ఉన్నతంగా చదవటమే కాకుండా మంచిని అలవర్చుకోవాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం ప్రసన్న, ఉపాధ్యాయులు శ్రీరామకృష్ణ సేవా సమితి సభ్యులు విశ్రాంత హెచ్‌ఎం ముత్యాల పాపిరెడ్డి, సంగీతం మాస్టర్ షేక్ చిన్న లాలుసాహెబ్ తదితరులున్నారు.

## చుక్కా విన్సెంట్‌పాల్‌జీ సన్మానం



**చిలకలూరిపేట టౌన్:** పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు చుక్కా విన్సెంట్ పాల్‌కు గౌరవ డాక్టరేట్ లభించటం అభినందనీయమని పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కొనియాడారు. హరియాణా రాష్ట్రానికి చెందిన మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్ పాల్‌కు ఇటీవల డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆదివారం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు లంకా ఆదినారాయణరెడ్డి, కందిమళ్ల మురళిధరరావు, బిట్రా నాగేశ్వరరావు, ఎ.కోటి సుబ్బారావు, ధారా కొండయ్య మాస్టారు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



సంఘటనా స్థలంలో మృతి చెందిన మల్లెల గణేష్

**సత్తెనపల్లి:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలోని నరసరావుపేట రోడ్‌లో గల చెక్‌పోస్ట్ వద్ద జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన మల్లెల గణేష్ (17) ద్విచక్ర వాహనంపై పేరేచర్ల నుంచి పిడుగురాళ్ల వైపు వెళుతుండగా నరసరావుపేట రోడ్ లోని చెక్ పోస్ట్ వద్దకు వచ్చేసరికి లారీని ఢీకొని తలకు బలమైన రక్తగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి రామకృష్ణ ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ యు.శోభన్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కోనేటిలో విహరించిన మరకతలింగేశ్వరుడు



**నకరికల్లు:** మండలంలోని నర్సింగపాడు గ్రామంలో వేంచేసి ఉన్న మరకతలింగేశ్వర స్వామి వారి ఆలయకోనేటిలో స్వామివారి తెప్పోత్సవం కనులపండువగా జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి విశేషపూజాదికాల అనంతరం సుందరంగా అలంకరించిన కోనేటిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. పలుప్రాంతాల నుంచి తెప్పించిన వివిధరకాల పూలతో రూపొందించిన హంసవాహనంపై స్వామివార్లు కొలువుదీరగా స్వామివారి నామస్మరణతో ఆప్రాంతం మార్మోగింది. పలుగ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి ఉత్సవాన్ని తిలకించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు.

## మల్లేశ్వరస్వామికి మహా అన్నాభిషేకం

**నకరికల్లు:** స్థానిక మల్లేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారిని విశేష అభిషేకాలు, మహాఅన్నదానం ఆదివారం నిర్వహించారు. స్వామివారి నామస్మరణ జపిస్తూ శనివారం ప్రారంభించిన ఏకాహం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు.


## ఉత్సాహంగా కార్ఫ్‌బాల్ టోర్నమెంట్



ఇరుజట్లను పరిచయం చేసుకుంటున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామిరెడ్డి

**పిడుగురాళ్ల:** గ్రామీణ క్రీడాకారులకు ఆదరణ పెరగాలని మాజీ జెడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి అన్నారు. పట్టణంలోని స్కాలర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి స్కాలర్ కార్ఫ్‌బాల్ టోర్నమెంట్ 8వ రోజు పోటీలను జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరభద్రుని రామిరెడ్డి ప్రారంభించారు. మొదటి మ్యాచ్ లో మంగళగిరి కేసీపీ, పూర్ణ సీసీల మధ్య జరగ్గా పూర్ణ సీసీ విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో పీపీ డబ్ల్యూ, ఎస్ఆర్ టెంపుల్ అమరావతి జట్ల మధ్య మ్యాచ్ జరగ్గా ఎస్ ఆర్ టెంపుల్ అమరావతి జట్టు గెలుపొందింది.







# "స్వయంకృషివలునికి"

# జన్మదిన శుభాకాంక్షలు

సామాన్య రైతు కుటుంబంలో జన్మించి,
స్వయంకృషితో తన జీవన యాత్ర ప్రారంభించి
నేడు రాష్ట్ర వ్యాప్తంగా గర్వించదగ్గ పారిశ్రామికవేత్తగా ఎదిగి,
పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా
ఎందరో పాడిరైతులకు, మరెందరికో ప్రత్యక్షంగా,
పరోక్షంగా జీవనోపాధి కల్పించిన రైతు జనబాంధవుడు
మన ప్రియతమ శాసనసభ్యులు

## "శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు" గారికి

## జన్మదిన శుభాకాంక్షలు



బొల్లా శ్రీనివాసరావు
మేనేజింగ్ డైరెక్టర్

బొల్లా గిరిబాబు
మేనేజింగ్ డైరెక్టర్

ఈదర నాగేశ్వరరావు
డైరెక్టర్



వీరవల్లి సుబ్బయ్య
డైరెక్టర్

రామినేని శ్రీనివాసరావు
డైరెక్టర్

చింతా గిరిబాబు
డైరెక్టర్

VALLHABHA
— HOMES —
Building Joys Forever!

వినుకొండ పట్టణంలో
ప్రప్రథమంగా
గేటెడ్ కమ్యూనిటి
నిర్మిస్తున్న
ఏకైక సంస్థ
వల్లభ హోమ్స్

VALLHABHA
MOUNT NEXT
A NEXT LEVEL LIFESTYLE

## వల్లభ ఫీడ్స్ ప్రై.లిమిటెడ్

బైపాస్‌రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా.
సెల్: 97041 96777, 96408 36999

## తిరుమల ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థలు

పిడుగురాళ్ళ

# వల్లభ మిల్క్ ప్రాడక్ట్స్ ప్రై.లిమిటెడ్

వెంకుపాలెం గ్రామం వినుకొండ; కాణిపాకం చిత్తూరు; మల్కాపూర్ హైదరాబాద్

సెల్: 99851 03777, 93810 27234, 98857 35363, 91211 55555

